8/6/18



ఫలితాలను విడుదల చేస్తున్న కెప్టెన్ లక్ష్మీకాంతారావు

## 'కిట్స్' ఎంటెక్

# ఫలితాలు విడుదల

- అటానమస్‌తో మెరుగైన ఫలితాలు
- కళాశాల సెక్రటరీ కెప్టెన్ లక్ష్మీకాంతారావు

భీమారం, జూన్07: ఎర్రగట్టుగుట్ట ప్రాంతంలోని కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీ మొదటి అటానమస్ బ్యాచ్-2018 ఎంటెక్, ఎంబీఏ నాల్గో సెమిష్టర్ ఫలితాలను కళాశాల సెక్రటరీ కెప్టెన్ లక్ష్మీకాంతారావు గురువారం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాశాలకు అటానమస్ రావడంతో నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థులకు అవసరమైన సాంకేతిక విద్యను కిట్స్ కాలేజీ అందిస్తోందన్నారు. అందుకే విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారని, ప్లేస్‌మెంట్‌లో రాణిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ట్రెజరర్ నారాయణరెడ్డి, డైరెక్టర్ డాక్టర్ మనోహర్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్‌రావు, మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి, ఎగ్జిమినేషన్ కంట్రోలర్ డాక్టర్ రాజనరేందర్‌రెడ్డి, ప్రొఫెసర్లు కిరణ్‌కుమార్, శ్రీ బాబు, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.